Reg. No. 757.

అభినవసరస్వతి

యనునొక మాసపత్రిక
అష్టావధాని జానపాటి పట్టాభిరామశాస్త్రిచే
ప్రచురింపఁబడుచున్నది.

గుంటూరు.

సంపుటము 13	1921 సం॥ ఆగష్టు	8 సంచిక

విషయములు.

చందానిర్ణయము [illegible]

ప్రథమ [illegible] రు 25 0 0 [illegible] రు 5 0 0
పోషకులకు రు 10 0 0 [illegible] 3 0 0

చంద్రికా ముద్రాక్షరశాల, గుంటూరు.

Printed at the Chandrika Press, Guntur, and published at Guntur, by the Editor Ashtavadhani Janapati Pattabhirama Sastry.

ప్రధాన పోషకులు.

1 శ్రీ శ్రీ జగద్గురు పుష్పగిరిస్వాములవారు.

2 శ్రీ శ్రీ రాజా గద్వాలసంస్థానాధీశ్వర సీతారామ భూపాల బలవంత్ బహద్దరువారు, గద్వాలసంస్థానము.

పోషకులు.

1 రామసింగుగారు, నెల్లూట్ల పాపురపు సంస్థానము మేనేజరు, నెల్లూట్ల.
2 రాయవరపు గవర్రాజుగారు, మూలపేట.
3 జాగర్లమూడి కుప్పుస్వామి నాయుడుగారు, కారంచేడు.
4 అల్లాడి లక్ష్మణరావుగారు, కరణం, జంగపల్లి.
5 రంగావఝ్ఝల హనుమయ్యగారు, జిల్లాకోర్టు వకీలు, నర్సారావుపేట.
6 గూడూరి వీరసాంబశివరావు సద్దేశపాండ్యాగారు, మానెకొండూరు.
7 కందుకూరు లక్ష్మీప్రసాదరావు బహద్దూరు జమీందారుగారు, ఉర్లాం.
8 మోతే గంగరాజుగారు-విస్సన్నపేట, గుండేపల్లియెస్టేటుజమీందారు.

సహాయకులు.

1 పట్వారి నారాయణరావుగారు, క్షీరసాగరము.
2 చింతలపాటి యజ్ఞయ్యగారు, మర్చెంటు, బెజవాడ.
3 జూలూరి వెంకటరత్నంగారు, వకీలు, గుంటూరు.
4 తమ్మన రామకృష్ణయ్యగారు, మర్చెంటు, బందరు.
5 వెలమకన్ని శోభనాద్రిరావుగారు, అడ్డూరు సివారు.
6 తంగెడ నరసింహారావుగారు, కరణం, మోజర్లంపాడు.
7 ఎనమంద్ర లక్ష్మీనరసింహంగారు, మర్చెంటు, బెజవాడ.
8 రావిప్రోలు రాఘవదీక్షితులుగారు, పోలీసుసబ్ యినస్పెక్టరు, రామకృష్ణరాజుపేట.
9 నెల్లూట్ల కేశవరావు దేశముఖుగారు, నెల్లూట్ల.
10 వావిళ్ల వెంకటేశశాస్త్రిగారు, చెన్నపట్టణం.
11 పెద్దిభట్ల వీరయ్యగారు, ప్లీడరు, బెజవాడ.
12 తిప్పరాజు కామేశ్వరరావుగారు, కరణం, దుగ్గిరాల.
13 పిల్లలమర్రి సోమయాజులుగారు, తహసీలుదారు, ఒంగోలు.
14 కాకుమాను హనుమయ్యగారు, నర్సారావుపేట.
15 రాచకొండ వెంకటరామయ్యగారు, మర్చెంటు, వినుకొండ.
16 మెదకు శివరావు దేశముఖుగారు, నల్లబల్లి.
17 గోటేటి వేణుగోపాలరావుగారు, పోలీసుసబుయిన్స్పెక్టరు, తాడేపల్లి
18 నారపరాజా వెంకటలక్ష్మీనరసింహారావు దేశముఖుగారు, తమ్మవరం.
19 దేవె రాజారాంబావగారు ఇనాందారు, దోమకొండ

అభినవసరస్వతి

సంపుటము ౧౩ { గుంటూరు. దుర్మతి సం॥ శ్రావణమాసము. } సంచిక ౮

త్రివర్గము.

శ్లో॥ జయతుజయతు దేవో దేవకీనందనోయం
జయతుజయతుకృష్ణో వృష్ణివంశప్రదీపః
జయతుజయతు మేఘశ్యామలః కోమలాంగో
జయతుజయతు పృథ్వీభారనాశో ముకుందః ॥

త్రివర్గమనఁగా ధర్మార్థకామములు. ఇవియే పురుషార్థములని చెప్పఁబడుచున్నవి. పురుషార్థమనఁగాఁ బురుషునిచే సంపాదింపఁదగిన పరమప్రయోజనములు. ప్రతిమానవుఁడుఁ గూడ నీలోకమున జనించినందులకుఁ గొన్ని పురుషార్థముల సంపాదింపవలెను. లేకున్న వాని జన్మము నామమాత్రమైయుండును.

అసంపాదయతః కంచిదర్థం జాతిక్రియాగుణైః
యదృచ్ఛాశబ్దవత్పుంసస్సంజ్ఞాయై జన్మ కేవలం ॥

జాతిక్రియాగుణములచే నేదైన నొకపురుషార్థమును సంపాదింపని మానవుని జన్మము డిత్థాదిశబ్దమువలె సంజ్ఞామాత్రమైయుండును గానఁ బ్రతిమానవుఁడును గొన్ని పరమపురుషార్థముల సంపాదింపవలెను. అట్టిపరమపురుషార్థములలో నీత్రివర్గము ప్రధానమైన పురుషార్థము. ఇతర పురుషార్థములన్నియు నీత్రివర్గమునందే యిమిడియున్నవి. దీని సంపాదించిన సకల పురుషార్థములు సంపాదించి నట్లగును. ఈనిమిత్తంబుననే మన యార్యవర్యులు దానముచేయు ప్రతి సత్కార్య ప్రారంభమునందును "ధర్మార్థ కామమోక్ష చతుర్విధపురుషార్థసిద్ధ్యర్థ" మని సంకల్పము చెప్పుచున్నారు. అనఁగా ధర్మార్థకామమోక్షములను పురుషార్థములు తమకు లభించుటకై వ్రతోపవాసాదులఁ జేయుచు భగవంతుని బ్రార్థింపుచున్నారు. అట్టిత్రివర్గంబు చక్కఁగ సేవించి యిహపరంబుల మిక్కిలి సుఖించి జగత్ప్రఖ్యాతి గాంచిన పుణ్యపురుషులు మనపూర్వులలోఁ జాలమంది గలరు. మన

మును నాపురుషార్థముల మిక్కిలి శ్రద్ధతో సేవించవలయును. పురుషార్థములగు ధర్మార్థకామముల స్వరూపము మాంగు విచారింతము.- ధర్మమన నేది? అర్థమన నేది? కామమన నేది? ఈమూంటిలో మొదటిది ధర్మము ధర్మమనఁగా గర్మజన్యాభ్యుదయ నిశ్శ్రేయసహేతుర పూర్వాఖ్య ఆత్మగుణో ధర్మః, అభ్యుదయనిశ్శ్రేయసే సాధకత్వేన ధారయతీతి ధర్మః. అభ్యుదయ నిశ్శ్రేయసములకు హేతువైన యాత్మగుణమే ధర్మమనియు నభ్యుదయ నిశ్శ్రేయసములకు సాధనభూతమగు కర్మమే ధర్మమనియుఁ జెప్పఁబడుచున్నది. దీనినే లోకోచితశాస్త్రోచితమగు ధర్మాచరణమనియుఁ జెప్పుదురు.

అర్థమనఁగా ద్రవ్యము, అర్థసంపద లేకున్న దేహయాత్ర జరుగనేరదు. శరీరపోషణకై యర్థము నావశ్యకము. కామమనఁగాఁ గోరిక. తన యాత్మ తనశరీరము సుఖింపఁజేయుటకై విషయముల నభిలషించుట కామము. ఈమూంటివలనను బురుషుండు సన్మార్గప్రవర్తకుండై ద్రవ్యము సంపాదించి యర్థసుఖంబుల ననుభవింపుటయుచితము కదా తెలియుచున్నది. ఇంతకన్న వేఱుపొంటి మేలుగలదు. ఇది ప్రతిమానవునిచేతను నభిలషింపఁదగినదియే. కనుకఁ బ్రతిమనుజునికి నీకోరికయుండితీరును. కొందఱిచ్చట నర్థకామములందున సుఖములభించుచున్నది కదా ధర్మమేలయాచరింపవలయునని శంకింతురు. అది యవిచారితరమణీయమున ననర్థహేతువు నగును. ఇచ్చట మనము మిక్కిలి జాగరూకులమై యీమూలాగ్రము విచారింపవలయును. దీనియందు ధర్మమే ప్రధానముగాని యర్థకామములు కావు. ధర్మముచే నర్థకామములు సిద్ధించును. కాని యర్థకామములచే ధర్మము సిద్ధింపనేరదు. ధర్మము లేకున్న మానవప్రవర్తనజరుగనేరదు. మానవప్రవర్తనమే యొనరకున్న ప్రపంచప్రవర్తనసంతము జరుగనేరదు. కనుకనే ధర్మము ప్రథమపురుషార్థముగా నంగీకరింపఁబడుచున్నది. అదియెట్లనిన నీసృష్టియందు ప్రత్యక్షభూతులగు దేవతలు కొందఱు గలరు. వీరిని ఋషిపుంగవు లాదియందుఁ గనిపెట్టిరి. వారే సూర్యుఁడు చంద్రుఁడు నగ్ని వాయువు పర్జన్యుఁడు మొదలగువారలు. సూర్యుఁడు లేకున్నఁ బ్రపంచమంతయుఁ దమోమగ్నమై యణఁగిపో

వును. చంద్రుడు ఓషధీశుడు. ఆతడు లేకున్న నోషధులు ఫలింపనేరవు. అగ్ని తపనకారి. ఇతడు లేకున్న నేకార్యములును జరుగనేరవు.

వరుణుడు జలాధిదేవత. అతడు లేకున్న జలములు వర్షింపవు. పర్జన్యుడు వర్షింపకుండెడు. అతడు లేకున్నను మానజీవములు జరుగనేరవు. ఇట్లే సోమాదులైన ఇంద్రయమాదులు వేగాదులగు సర్వదేవగణమును బ్రహించుచున్న భాగ్యభాగభూతులై యుండిరి. వీరు మనకత్యంతము గడు బాగయినవారలై సర్వకాలముల రక్షించుచున్నారు. ఇట్టివారియందు మానవుడు మిక్కిలి కృతజ్ఞుఁడైయుండినగాని మానవుడు సద్గతులులభింపవు. ఆ కృతజ్ఞత కలిగియుండుటకొఱకే ధర్మాచరణ మేర్పఱుపఁబడినది. మానవుడు చేయుధర్మములకు సాక్షులందు వారీదేవతలే. అదియెట్లనిన మానవుడు చేయు యజ్ఞాది దేవకార్యములందు మన మొసంగు హవిర్భాగాదుల గ్రహించి తృప్తిచెంది పర్జన్యముఖమునఁ దగువర్షమునిచ్చి యోషధుల జక్కఁగఁ బండఁజేసి మనల గష్టములపాలు గానీయక కాపాడుచుందురు. శ్రీభగవానుఁడు గీతలయం దిట్లు నుడివియుండెను.

శ్లో॥ సహయజ్ఞాః ప్రజాస్సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః। అనేన ప్రసవిష్యధ్వ మేషవోఽస్త్విష్టకామధుక్॥ దేవాన్భావయతానేన తే దేవా భావయంతు వః। పరస్పరం భావయంతః శ్రేయః పరమవాప్స్యథ॥

సృష్టికాలమందు బ్రహ్మ యజ్ఞములతోఁ గూడఁ బ్రజల సృజించి యోమానవులారా! మీరు యజ్ఞములచే నభివృద్ధిచెందుఁడు. ఇవి మీకిష్టకామ్యంబుల నిచ్చును. వీనిచే దేవతలఁ బూజింపుఁడు. పూజితులగు నాదేవతలు మిమ్ములఁ జక్కఁగఁ గాపాడుదురు. మీరిట్లు పరస్పరసంరక్షణ మొనరించుకొనుచు శ్రేయఃపరంపరల ననుభవింపుఁడు.

శ్లో॥ ఇష్టాన్భోగాన్హి వో దేవా దాస్యంతే యజ్ఞభావితాః। తైర్దత్తానప్రదాయైభ్యో యో భుంక్తే స్తేన ఏవ సః॥

మీ యజ్ఞాదులచే సన్మానింపఁబడిన యమరులు మీకిష్టభోగంబుల నిత్తురు. ఎవఁడు వారిచే నొసంగఁబడు నిష్టభోగంబుల వారికొసంగక భుజించునో వాఁడు ముమ్మాటికి దొంగయని చెప్పఁబడెను. దీన నేమితోఁచుచున్నది; బ్రహ్మదేవసంఘ

మును సృజించి తదుపరి మనల సృజించెను. దేవతలు మానవదత్తహవిర్భాగంబుల భుజింపుచు మనుష్యాధీనులై యుండిరి.

మానవులు దేవదత్తములగు నోషధుల భుజింపుచు దైవాధీనులై యుండిరి. వీరల కాధారాధేయంబులు పరస్పరము సాధారణములై యున్నవి. మానవులొసంగు హవిర్భాగంబులు దేవతల కాధారము. దేవతలొసంగు సస్యాదులు మానవుల కాధారము. ఈరెంటిలో నేదిభంగమైనను సృష్టి జరుగనేరదు. ఇంతకుదిగువ నిట్లుచెప్పెను భగవానుడు. "శ్లో॥ అన్నాద్భవంతి భూతాని పర్జన్యాదన్నసంభవః। యజ్ఞాద్భవతి పర్జన్యో యజ్ఞః కర్మసముద్భవః॥ అని చెప్పెను. అన్నమువలన భూతములు జనించుచున్నవి. అన్నము పర్జన్యునివలనఁ గల్గును. పర్జన్యుఁడు యజ్ఞమువలన నుత్పన్నుఁడగును. యజ్ఞము కర్మసముద్భవము—కర్మమనఁగా వైదికమైన విహిత ధర్మము. అది భూతాధీనము. కర్మము భూతములవలన జనించుచున్నది. ఇట్టిది సృష్టిచక్రము. ఇది యుక్తగమనము చేయుచుండవలెను—ఏనియందేది లోపించినను ప్రపంచచక్రమునకు భంగము కలుగును—కనుకనే ప్రపంచవిషయవ్యవహార రహితులగు జ్ఞానులు నవిద్వాంసులగు కర్మసక్తులెట్లు కర్మములు చేయుదురో యట్లే కర్మసక్తులు గాక లోకసంగ్రహార్థము కర్మము చేయవలెననియు ధర్మము నెన్నఁబాయఁగూడదనియు, శ్లో॥ సక్తాః కర్మణ్యవిద్వాంసో యథా కుర్వంతి భారత। కుర్యాద్విద్వాంస్తథా సక్తశ్చికీర్షుర్లోకసంగ్రహం॥ అను క్రింది శ్లోకమునఁ జెప్పఁబడియున్నది. ఎంతవరకు శరీర మీలోకమున నుండునో యంతవరకు నెట్టిజ్ఞానియైనను ఎల్లోచి శాస్త్రోక్త విహితంబగు ధర్మ మాచరించియే తీరవలయునని భగవదభిప్రాయము. ఇట్టి ధర్మమాచరించుట కధికారి యెవఁడు? ఆచరింపఁదగిన కాలమెద్ది? యనిన మొదట ఏపని చేయఁదలంచినవాఁడా పని నెట్లాగమును గ్రహించికదా చేయవలెను? అట్లే ధర్మము చేయుటకు ముందు ధర్మస్వరూపము చక్కఁగ గ్రహింపవలెను.

[సశేషము.]

పల్నాటి పట్టుకల

పల్నాఁడు ప్రాచీనకాలమునుండియుఁ బ్రఖ్యాతివంతమైన దేశమై యున్న యది. ఇందులకుఁ గ్రీస్తుశకము 12వ శతాబ్దమున బ్రహ్మనాయని మంత్రిత్వము క్రిందనుండిన బాలమల్దేవరాజులకును నాయకురాలి మంత్రిత్వము క్రిందనుండిన నలగామునలసింగరాజులకును గారెంపూడిలో జరిగినయుద్ధమే ప్రబలనిదర్శనము. ఆయుద్ధమున స్వర్గమధిష్ఠించిన ధీరులే యిప్పటికిని పల్నాటివీరులని ప్రసిద్ధిగాంచియుండిరి. ఈపల్నాఁడన్నింటితో పాటు 18వ శతాబ్దమున మొదలుగాని వందేస్థుల పరిపాలనముక్రిందికి వచ్చినదిగాని మొత్తముమీఁద బూర్వాపరసంగతులు మనకుఁ దెలియకున్నను 7 మొదలు 11వ శతాబ్దములవఱకుఁ బల్లవులును 12, 13వ శతాబ్దముల హైహయవంశజులైన యలుగు నలసింగ నలగామ బాలమల్దేవరాజులును గాకతీయులును 14వ శతాబ్దమున రెడ్లును 15వ శతాబ్దమున కృష్ణదేవరాయాదులును 16, 17వ శతాబ్దములలో మహమ్మదీయులును బరిపాలించినట్లును మహమ్మదీయుఁడగు నౌరంగజేబుపాదుషా కాలమున బ్రాహ్మణులైన రామరాజువారు జమీందారులై యుండినట్లును దరువాత మాచెర్ల తుమ్మరుగోట గురిజాల గారెంపూడి దంగెడ గ్రామములు లైదుమహాల్లతో సీమలుగా విభజింపఁబడి యుండు మాచెర్లలో రామరాజువారును తుమ్మరుగోటలో సీతిరాజువారును గురిజాలలో సుగ్గిరాజువారును గారెంపూడిలోఁ బినుగువారును దంగెడలో దంగెడవారును దేశముఖు దేశపాండ్యాలుగా నియమింపఁబడి యేలినట్లును దేశచరిత్రలనుండియు శాసనములనుండియుఁ దెలియవచ్చెడిని. భారతీయులగు ప్రాచీనరాజులు ప్రజాశ్రేయములగు రై తెఱంగి బహురమ్యముగాఁ బాలించియుండిరి. పాశ్చాత్యప్రభుత్వపరిస్థితులు ప్రస్తుతము ప్రజలకుఁ బరితృప్తికరములు కాకయున్నవి. పల్నాఁటిఫారెష్టుమూలమునఁ బలుకష్టములు ప్రాప్తించుచున్నవి. గవర్నమెంటువారి నిర్బంధములు లేకయున్న నడవులు నిర్మూలములగునని వారి యభిప్రాయము. కాని యింత నిర్బంధము లేని వెనుకటిదినములలో నున్న యడవి ప్రకృతము చాలవఱకు క్షీణించియుండుట యందఱు

నెలకొంగినదే. ఆసంగతి యట్లుండనిండు. పశువులు యథేచ్ఛముగాఁ బోయి మేయకుండఁ బుల్లరి పుచ్చుకొనుట ప్రారంభించిరి.

ఒక్కమాఱు పుల్లరికట్టుటయు వత్సరాంతమునను నిరంతరాయముగాఁబోయి మేయుటయుఁ గొంతకాలము జరుగుచువచ్చినది. ప్రకృతము పుల్లరికట్టి పరిమెంటుపుచ్చుకొన్నను మేపుకొనఁదగిన ప్రదేశములు కాలఁదిగనే నిర్ణీతములైయుండుటట్లుండఁ బెద్ద వర్షాకాలములలోఁ గూడఁ గాపరులు పరిమెంట్లు సిద్ధముగాఁ గొని తిరుగలేరు. పెట్టుపుట్టములకే కఅవైయున్న యీ కాలమునఁ బుట్టుబీదలగు కాపరులు పరిమెంట్లు సేకోటు జేబులలోఁ బెట్టుకొని వనవిహారముఁ జేయుదురు? అట్టినట్లు నేనాచరో యేగార్డో వచ్చి పట్టుకొని పరిమెంట్లు లేవన్న కారణముచేఁ బుల్లరికట్టిన పశువుల నన్నింటిని ముందుబందెలదొడ్డిలోఁ బెట్టి పశువునకుఁ బావలయో యర్ధరూపాయయో ప్రాయశ్చిత్తదక్షిణగాఁ బెట్టించుటయే కాక యారాడిపార్టుమెంటు చట్టప్రకారము క్కొక్కదానికి రెండురూపాయలో మూఁడురూపాయలో తుదిదక్షిణ వసూలుచేయుందురు. ఇట్లు సంవత్సరమునకొక్కపర్యాయమైన సంతోషింపవచ్చునుగాని రెండుమూఁడుపర్యాయములుగూడఁ దటస్థించుచుండును. తన్మూలమునఁ బశువులసంపాదించుకొన్నవాఁడు పనుపాట్లకు మేరయే లేకయున్నయది. ఇట్లు పడిపడి తొల్లి బ్రహ్మనాయునిచే సృష్టింపఁబడి చంద్రవంశదరిం దేజరిల్లు నాగవెల్లభుండను 40 గ్రామములవారును మహాత్మగాంధికల్పితంబగు నసహాయోద్యమం బవలంబించిరి.

ఫారెస్టుడిపార్టుమెంటు వారితోఁ దమకుఁగల సకలసంబంధంబులను వదలుకొని తమతో వారలకుఁగల సంబంధముగూడ వదలించిరి. వారికి గృహస్థు లిండ్లీయకయు వర్తకులు భోజనపదార్థములు పెట్టకయు మంగలులు తలగొఱుఁగకయుఁ జాకలులు బట్టలుతుకకయు నమ్మకట్టిరి. పైయధికారులు వచ్చి బ్రతిమిలాడుకొన్నను బట్టినపట్టువిడరైరి. తుదకుఁ బెద్దకలెక్టరు డిస్ట్రిక్టుఫారెస్టరు కననకొ వేటను బోలీసుసూపరింటెంటు మున్నగు నున్నతోద్యోగు లనేకు లొక్కమాఱువచ్చి మూఁచర్లలో మకాము వేసిరి. వీరితోడనే సహాయనిరాకరణసూత్రములను

జనులకు సత్యాగ్రహముగా బోధించి పట్టినపట్టును వీడకుండఁ జేయుటకు బ్యారిష్టరు ఉన్నవ లక్ష్మీనారాయణగారును జిల్లాకోర్టుప్లీడరు మాడభూషి నరసింహాచార్యులుగారును మాంచెర్లకుఁ బోతెంచిరి. సభలుజరుప మొదలిడిరి. జను లంతమంది యధికారులనుగూడ లక్ష్యపెట్టక పూర్వోక్తమైన తమపనిలోననే తాముండిరి. జిల్లామెజస్ట్రీటుగారికిఁ గూడఁ జిక్కుఁగు చిన్నాపంచదార తేదని. కలెక్టరుగారు కన్నులెఱ్ఱఁజేసిరి. పోలీసు బలగముతో నాలో దిలచిరి. వీరలీయుద్యమమునందుఁ బట్టుదలతోఁ బనిసేయుచున్న నుగ్గురుమహాత్ముదీయులపై నొకయన్యాయపుఁగేసు బనాయించిరి. కలెక్టరుగారు వెంటనే విచారించి వారి కెనిమిదేసిమాసములు కఠినశిక్ష విధించి యితరులకు భయముజనించుటకై రాయవెల్లూరి జైలులోనే యుంచిరి.

గుంటూరు గోలాహలము.

వారి కచేరీలోఁ దృష్టి కాక ఉన్నవలక్ష్మీనారాయణగారికిని మాడభూషి నరసింహాచార్యులుగారికిని నోటీసుచేసి క్రిమినల్ప్రొసీజరుకోడ్ 107వ సెక్షనుక్రింద జామీనీయవలసినదనికోరిరి. వా రందుల కనమ్మతులైరి. అంతట వారి నైమానిమిషములు విచారించి యొకసంవత్సరము విడిశిక్షౖ దువిధించి వెంటనే గుంటూరునకుఁ బంపివేసిరి. ఈ వార్త తెలియుటతోడనే గుంటూరులోఁ గోలాహలము బలమయ్యెను. అసహాయోద్యమముపట్ల నభిమానములేని వారందఱికిని వావేశం బంకురించెను. న్యాయవాదులు న్యాయస్థానములకుఁ బోమానిరి. కోమట్లు కొట్లుమూసిరి. బాలురు స్కూలులవిడిచిరి. వేయేల యందఱును నాత్మకార్యములవదలి యసహాయోద్యమమునం దడుగుపెట్టిరి. లక్ష్మీనారాయణగారిభార్య స్త్రీస్వభావసులభమగు భయసంకోచాదులవదలి పురస్త్రీలకందఱికిని బోధసేయుచుఁ దిలకుస్వరాజ్యనిధికిఁ జందాలు ప్రోగుచేయుచు నరకాసురయుద్ధమున సాత్రాజితిమాదిరి వీరవిహారంబొనరించి బందీకృతుఁడైవచ్చు భర్త కెదురేగి బహ్వానందముతోఁ బ్రఫుల్లపుష్పమాలికలచేఁ గంఠ బలంకరించెను. అంత నాయిరువురుప్లీడరులను రాయవేలూరుచెఱసాలకుఁ బంపివేసిరి. వా

రికిఁ దోడ్పడువాఁడునను ననహాయవాదు లభిముఖులగుచు ననేకవిధం బులగు స్వాగతంబు లొసంగిరి. అట్లందఱిచేతను నభినందింపఁబడి యమ్యురువురు నాయకులును కృష్ణజన్మస్థానమునఁ బ్రవేశించి స్వరా జ్యరథమును సన్నద్ధము చేయుచున్నవారు

ఇట్టిపట్లనే కల్లుసారాయి పాటలు వచ్చుటయు నిరాకరణవాదు లచ్చటచ్చట బోధించి యెవరిని పాటవెట్టకుండఁ జేసిరి. ఆంధ్రదేశ నాయకుఁడు కాంగ్రెసు దళపతి దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారు గుంటూరునందలి గుంటూరుకో డిస్ట్రిక్టుకలెక్టరాఫీసునకే మద్యపాననిషే ధపు యుద్ధప్రయాణము ... డిస్ట్రిక్టుకలెక్టరుగారగు గుండురావు గారు నమస్కరించి ... చేయుచుండిరి బెదరించి దుష్ప్రసంగములు కావించినను దార్జిల్యపు హోత ... దగినసమాధానము చె ప్పుచుండఁ ద ... దట్టుదలకల ... రన్నైనను పాటపాడకుండఁ జేసెను అందుపై గుండురావుగారు కొండ వెంకటప్పయ్యగారిపైఁ బగబట్టియుండి రి. న్యాయవాదిన్యాయము నుశీలించిన కారణము చేమూసి ... కాణములను వైశ్యులు తీసుకొనిపోవ గినిసి సుబ్బయ్యనాయుఁడుగారను నొక పోలీసు సబిన్స్పెక్టరు వీధులవెంట బైలుదేరి కొట్లను తెఱపించుటకుఁ బ్రయ త్నింపఁగా గుంటూరుపుర వైశ్యప్రముఖులగు మద్ది వెంకటసుబ్బయ్య గారును జీమకుర్తి బసవయ్యగారును వైశ్యబాలుఁడగు బారిష్టరు హనుమయ్య గుప్తగారును వచ్చి వైశ్యులను భయపడక బాపి కొట్లు తెఱవకుండఁ జేసిరి, భట్టిపోలు సూర్యప్రకాశరావుగారను మఱియొక యువకుఁడు రాజకీయకారాగారాలలోఁ జనువవలదని విద్యార్థులకు బోధింపుచుండెను. వీరికన్నిటికిని సుబ్బయ్యనాయుఁడుగా రాగ్రహపూ రితులై గుఱ్ఱపు కొరడాచేఁ బిల్లలనేకాదు పెద్దలనేకాదు కొట్టుటకారం భించిరి. కాంగ్రెసువారితో జ్ఞానమును మహాత్ముని యాజ్ఞయు దౌర్జన్య ము కూడదనియుండఁబట్టి ద్రౌపదిని సభకీడ్చి వలువలొలిచినాఁడు కౌరవులందఱిని భస్మముఁ జేయఁ గలిగియు ధర్మరాజునానతిని మిన్న కున్న భీమార్జునాదులవలె దేవులవిధమున గుంటూరుజను లూరకుండిరి కాని లేనిచో గొరడాయాడించిన సుబ్బయ్యనాయుఁడుగారిని మఱచిపోవల

సివచ్చెడిది. అట్లు కొరడాలచే జనులఁగొట్టియు సూర్యప్రకాశ రావుగారి నరెస్టు చేసియు నాయఁడుగారు పల్నాఁటిలోఁ బుట్టినప్రజల కోపానల మునుమతింత ప్రజ్వరిల్లఁ జేయుటయు గుండురావుగారా జ్వాలఁ జల్లార్చుటకు విధము నాలోచించుచు నాసమయమున కద్దికిం బఱతెంచిరి. అప్పుడు యుక్తాయుక్త విచారము తక్కువైన బాలురు వారిపై రాళ్ళు రువ్వ నారంభించుటయుఁ గొండ వెంకటప్పయ్యగారు వచ్చి యా దుష్కృత్యము నాపి వేయించిరి.

అప్పట్లు వెంకటప్పయ్యగారే సహాయింపఁ జేయుచున్న గుండు రావుగారిస్థితి యేమయ్యెడిదో తెలియదు. అట్లయినను నాయఁడు గారు వెంకటప్పయ్యగారినే సాధింపనకట్టిరి. పెద్దకలెక్టరుగారికిని గుండురావుగారును సుబ్బయ్యనాయఁడుగారును మనోభ్రమలు చేసి వెంకటప్పయ్యగారు మున్నగు గుంటూరు పురప్రముఖులకుఁ గొందఱకు వారంట్లు జారీచేయించిరి. పోలీసుసూపరింటెండెంటుగారు వలదనియెంత బోధించినను వినక కలెక్టరుగారు పైయుదుపురిమనోభ్రమలోఁబడి జూలై ౩౦ వ తేది మిట్టమధ్యాహ్నమునఁ గొండా వెంకటప్పయ్యగారిని మద్ది వెంకటసుబ్బయ్యగారిని జేమకుర్తి బసవయ్యగారిని హనుమయ్య గుప్తగారిని వారంట్లనొందఁ బోలీసువారిచేఁ బట్టి తెప్పించి చెఱసాలలోఁ బెట్టించుటయు భోజనములకుఁగూడ మధ్యాహ్నపు సిద్ధముల వీఁదను సంపించిన పురజనులకీవార్త చెప్పఁబడుటతోడనే స్త్రీ పురుషు లందఱును నెట్లుండిరవా రట్లే బాష్పపూరితలోచనులై పరుగెత్తి సబ్జైలును జుట్టుకొనిరి. దౌర్జన్యకరాత్య నిర్బంధమే లేకయుండిన నాసమయమున నెంతకలవరమైనను జరిగి తీరెడిది. గుంటూరు జనులేకాక యెక్కడెక్కడినుండియు వచ్చి జను లిరువదివేలమంది సమావేశమై తాలూకాఫీసు చుట్టును దండువిడిసిన నట్లు విడిసిరి. అప్పుడే శ్రీ కలెక్టరుగారు కేసువిచారణకుఁ దీసికొని రిజర్వు పోలీసుల నూఱుమందిని దాలూకాఫీసు చుట్టును గజమున కొకరి చొప్పున బారులుదీరిపించి సాయుధహస్తులఁగా నిలువఁబెట్టిరి. జను లేమాత్రము దౌర్జన్యమును జూపినను గాల్చి వేయుటకుఁగూడ సంసి

ద్ధులైయుండుట కనిపెట్టి జిల్లాకోర్టువకీలు గొల్లపూడి సీతారామశాస్త్రి గారప్పట్ల నాయకులై నిల్వఁబడి స్వదేశసేవకులద్వారమున జనుల కలకలమును వారింపఁజేయుచు సాయంకాలము 4 గంటలవఱకును నిశ్శబ్దముగాఁ గూర్చుండఁబెట్టి యప్పటికిని విచారణ సాగియుండ నా యిరువదివేలమంది ప్రజలను జాతీయకలాపాఠశాలకు సమీపమున నుండు పెద్దమైదానమునకుఁ దీసికొనివచ్చి యుపన్యాసము నారంభించిరి. నాయకులఁ జెఱసాలం బెట్టినతోడనే గుంటూరులోని న్యాయవాదులందఱును హనుమద్దేవాలయమునఁ జేరి కొంతవడి విచారించియుఁ దుదకు ధైర్యముతెచ్చుకొని తత్పూర్వ మింకను బట్టుకొనియున్న లోభమును వదలి త్యాగముఁబూనినవారై డిసెంబరు తుదవఱకును న్యాయస్థానములకుఁ బోమని ప్రమాణపత్రముపై 35 మంది యొక్కుమ్మడి దస్కతులు పెట్టిరి.

అట్లుత్త దస్కతులుపెట్టుటయేకాక వారందఱును నిరాకరణోద్యమప్రచారమునకై నడుములుగట్టి నాఁటిసాయంకాలసభకు సమావేశమైరి. అందు గోవిందరాజుల శ్రీనివాసరావుగారును దేశిరాజుహనుమంతరావుగారును మున్నగువారు నెలకు వేలరూపాయల యార్జన మాగలవారు. అట్టివారందఱును దేశనాయకుని జెఱసాలవైచుట తోడనే తమదేశభక్తిని జూపించుట యెంతయు సంశ్లాఘ్యము. ఆ నాఁడు పంపిన నాయకచతుష్టయమునేకాక గొల్లపూడి సీతారామశాస్త్రిమున్నగు మఱికొందఱఁగూడఁ జెఱసాలకుఁబంపుదురను వదంతి పట్టణమంతటను వ్యాపించిపోయెను. నాఁటిసభను సీతారామశాస్త్రిగారు తమదేహమును దాము మఱచి యధికారుల కుండగమునంతయుఁ బ్రజలకు విప్పిచెప్పుచు మీయాజ్ఞ యెప్పుడైన నప్పుడు కారాగృహమునకువచ్చుటకు సంసిద్ధుఁడనైయున్నవాఁడనని కలెక్టరుగారికి సందేశ మంపుటయేకాక బందీకృతులగు వెంకటప్పయ్యగారివద్దకుఁ దానుఁబోయి సందర్శించి చింతించుటయు వారు తనభయముఁ బాపి ఉన్నవలక్ష్మీనారాయణగారిని మొదలుకొని యిప్పటికి మమ్ముల నేడుగుర జైలులోవేసిరి కావున నీ యేడుగురికిని నేడు వేలమంది జైలు

వనువచ్చిననాఁడుగాని నేనుసంతోషింపననియు నప్పుడుగాని జనులు స్వరాజ్యరథారోహణమున కర్హులుగారనియుఁ జెప్పినసంగతి నుద్ఘాటించి యిప్పట్ల జైలునకురా సంసిద్ధులైనవా రందఱును జేతులెత్తుఁడని ప్రార్థింపఁగా సభలోనుండిన యే భీరువులోతప్ప మేము మేమని యందఱును గేకలువైచినవారలే. అప్పుడే బొంబయిలోజరిగినసభకు సమావేశమైన మహాత్మాగాంధికీవార్తతంతిద్వారమునఁ దెలిపిరి. మఱునాఁడు బ్యారిష్టరు టంగుటూరు ప్రకాశముగారుమున్నగువా రచ్చటనుండి విచ్చేసిరి. ఆగష్టు ఫష్టుతేదియై యామఱునాఁడు తిలకు సంవత్స రవిమోకమయ్యెను. ప్రజ దినదినప్రవర్ధమానమగుచుండెను. ప్రత్యహమును సభ కయిదాఱువేలమంది స్త్రీలును నిరువదివేలమందికిఁ దక్కువలేకుండఁ బురుషులును వచ్చుచుండిరి. గుంటూరులో న్యాయవాదులు కోర్టుల బహిష్కరించినవార్త విన్నతోడనే నర్సరావుపేటలోగూడ నట్లొనర్చిరి- ఒక్కప్లీడరు లేయనయేల యాఫీసులన్నియుఁ గదలిపోయెను. కొంద ఱుద్యోగముల మానివేసిరి. తరువాత మరల నుద్రేకము తగ్గి వెనుకంజవేసినను దేశభక్తుఁడు జైలులో నున్నంతవఱకు సబ్జడ్జీలయంతటివారికే సంచలనముగలిగి సహాయనిరాకరణమునకు సన్నద్ధులైరి. ఆగష్టుఫష్టుతేదీ ననేకులు విదేశవస్త్రబహిష్కారముం గావించిరి. బహిష్కరించినవస్త్రంబు లన్నియు భస్మీకృతమయ్యెను. స్వదేశీయములగు నూతనవస్త్రములధరించి విదేశవస్త్రములుగుట్టలుగుట్టలు తగులఁబెట్టు నాఁటియుత్సవముచూడ దీక్షావస్త్రధరులై యజ్ఞమునఁజేయు హోమంబు ననుకరించెను.

ఆ విదేశవస్త్రదహన మొక్కనాఁటితో సమాప్తింబొందక ప్రత్యహమును రావణాసురునికాష్ఠముంబోలి మండుచునే యుండెను. జనులు తలపాగాలను దొడిగికొన్నచొక్కాలను మీఁది యుత్తరీయములను గట్టుపుట్టంబులను నక్కడి వక్కడనే విదేశవస్త్రములమీఁదఁ బుట్టిన తమ యనిష్టమును వెల్లడించుచు మంటలలో విసరివైవ మొదలిడిరి. ఇట్టి జనోద్రేకమును గలెక్టరుగారు కొంత ప్రత్యక్షముగాఁ జూచియుఁ గొంత చారులవలన వినియుఁ జేసినపనికి విచారించెను

కొండా వెంకటప్పయ్యగారే తనపై రాళ్ళు వేయుంచిరని చెప్పిన గుండు రావుగారి సాక్ష్యమును గ్రహించెను. పాప మాయన ముఖ్యనాయకులం జెరసాలనుంచినచో జనులు ముదుసుకొందురని యెంచి గుండురావు గారియొక్కయు సుబ్బయ్యనాయుని యొక్కయు దుర్బోధకు లోనయ్యెం గాని తానుకొన్నట్లుగాక యితరులయొద్ద తిరిగెను అంతటిలోనే తెలివి దెచ్చుకొని మొదలు వెంకటప్పయ్యగారిని విడిచిపెట్టివైశ్యులపైంగేసు చార్జీ చేసెను. వారును దండకర్హైరి. మానుసాక్షులెవరైన నున్నారా యనియడిగిన సూర్యచంద్రులం జూపించిరి పైన నీశ్వరునిం గూడ గనం బఱచిరి. వీరి సత్ప్రవర్తనమునకును వీరి దైవభక్తికిని వీరి దేశాభిమాన మునకును దండింకించి కలెక్టరుగారు [illegible] వీరినిగూడ వదలివేసిరి స్వరాజ్యోద్యమతత్త్వం సరిగా గ్రహించని సామాన్యజ నులు సంతోషవార్త నాలకించెను జెరసాలకేగివచ్చిన నాయకుల కిది ప్రీతిపాత్రము కాకపోయెను. ఇట్లు మఱికొందఱు గూడ జైలుల కంపుబడినవారైన యీయుద్యమ మింకను వృద్ధిగాదనియుం సత్యాగ్ర హాని పడెను; స్వరాజ్యార్హులము గామనియు దేశనాయకులు తలంపు నాయకులు తలం పేయనవేల యీయుద్యమమునకు మూలకందమైన గాంధిమహాత్ముండీ వార్త విన్నతోడనే యానందపరవశుండై వారు పు మీందనుండి యొగిరిపడి మిమ్ము నరెస్టుచేసినందులకు సంతసించితినిగా వున మీరు విచారింపక ధైర్యమునువీడి యీయుద్యమమును జెంపు చేయుండనిరి నాయకులవదలినవార్త విన్నతోడనే చింతించుచున్నా డనియు సందేశమంపెను. కావున వీరిని వదలినయెడల వారు లోనే వారు మెలంగిన దేశమంతయు జైలులోనున్నట్లుగానే భావించి సత్య శాంతిత్యాగధర్మములు లవమేని వీడక యనుదినముం బనిచేసి మహా త్ము నాజ్ఞాప్రకారము మెదలుదుమేని డిసెంబరుతోడ స్వరాజ్యము సంప్రాపించుట సత్యము.

చం॥ అన్నులపూరాదు నప్పుడు కన్నైనను మానుకవాదు నుండి కా
వున విమలాన్నతంబుదమి బున్నగ సర్వము లై వసించు" దం
చనటయు నీరు కైదుగ నప్పటి నుండియు నిర్వికారములై
మునియును గోన్ని సర్వములు మానవు లెంతయు సంతసంపదన్, ౫౭౧

తే. తరువాత ఘుమిగలగ్రాజ పరస్వతీతీర్థమందు స్నాతులయియోఁ ద
ద్వారచిత్రశిల స్పృశించియు సుగలోకంబునకు నపుగఁ జొచ్చిరి వేడ్కన్, ౫౭౨

కం॥ అంతట భయము యుంగ్రదుం దంతమునింకగాడి నలువ జంతికమునవరున్
జింతిలుచు నేగి యూతని కంతయు వివరింపఁదలంచి యప్పుడిట్లనియెన్, ౫౭౩

తే॥ ఉత్పత్తి కల్పితంబైన సారస్వత స్నానమున మునిఁగి చిత్రశిలం బాఁకి మూర్ఖులైన
జనము లందఱును మన్నిగు స్వర్గమునకుఁ గృతమహాపాపులయ్యు వాగీశ! యిపుడు"

చే॥ జనసులం డిట్లనియె, ౫౭౪

కం॥ "నరులు శుభ శుభకర్మము లిందు దమ యొనర్చు సుగతి నియతిన్
జరిపెదనా సృష్టి గమనించితి మృషమూలకర్మము దేవా! ౫౭౫

తే॥ నేడు మహిమంబు నందును పాపపురుషు దూరము గనుండుచుండెడి నారకమ్ము
లిట్టి సారస్వత స్నానమున నిప్పు సుడి యెనభివతమైన నన్నైన విడువు" ౫౭౬

కం॥ అనియిటు నా ప్రయత్నము విజ్ఞానసుందోదమున్న వణంగని యీ
ఘనత యంబు సమాంబునఱిపు"మటన్న నాతఁడు దుర్గముననే ౫౭౭

కం॥ సారస్వత మార్గంబును జేరంగఁ బోయి మంటచే నద్దానిన్
బూడిదచి చిత్రశిలను విదారణముం జేసిముంచఁ దలఁచెనమాత్రన్, ౫౭౮

ఉ॥ ఇప్పటికిన్ మనుష్యుల వసుకిగ వ్యవసాయ దతపంబు వా
గొప్పగఁ జేయు శీఘ్రముగఁ గోరవలోకి పోందు, మంకటుం
డప్పటికిన్ ఐసింమునటు నీర్వయుఁ గూడ, నట పరిత్యము
యుత్సవ దివ్యతీర్థము మహాదులింగము తత్త్వలంబునన్, ౫౭౯

ఉ॥ ఇనినదాయుమానవుల దాఁకఁగ నెప్పు పాతకంబు లో
మానివ రేఖలార! మఱి మాఘపు శుక్ల చతుర్దశీతిథిన్
బూనితదివ్యలింగమును బూజయొనర్చిన నట్టివారు పక్ష్మ
త్రిదియు మీకులోకమున కేగి మహోన్నతి నుండఁగల్గెడిన్, ౫౮౦

* ఫలశ్రుతి *

క॥ తమదగ్గఱ భాగంబును మడక శ్రీయమునిపదంబు నొప్పారమునందున్
వినలంపడ నగు మన్నన నిడి యాపని నాశము సుదు శిష్యులారా ! ౫౮౧

తే॥ ఎవ్వఁడు శయనప్రబోధనదినములను నుపవసించి వారిని భక్తియుక్తిఁగొల్చు
వాఁడు వైకుంఠనగరనివాసిగాఁగ నుండఁగలుఁగును మౌనిప్రకాండవర్య! ౧౮౨

పృథ్వి॥ అశూన్యశయనాభిధంబయిన కృష్ణపక్షద్వితీ
యను శేషశయనప్రియంబయి విరాజిలున్ ధాత్రిపైన్,
బ్రశస్తముగ తత్తిథిన్ సలిలశాయికిం బూజనల్
సశాస్త్రముగ పద్ధతిన్ సలుప నేగుఁ దల్లోకమున్, ౧౮౩

వ॥ అని వినీతసూతనందనా! యచ్చట జలశాయి యందులకై వసియించె? యతని పూజనము విధంబెట్టిది? యయ్యది సవిస్తరంబుగ వినవలతుము చెప్పుమని శౌనకాదులు ప్రశ్నించుటయు నప్పౌరాణికుం డిట్లనియె, ౧౮౪

సీ॥ తొల్లి బాష్కలిపేరిటి దొడ్డయసుర సర్వగీర్వాణగంధర్వసైన్యముల క
జేయుఁడై భూతలంబు వశీకరించుకొని మహాబలమున దైత్యకోటిఁ గూడి ౧౮౫

చం॥ దివమునకేగ నచ్చట సుదీర్ఘరణంబు తటస్థమయ్యెఁ, గ్రో
ధ వివశులైన వేల్పులకు దైత్యులకుం బదివేలయేండ్లు లా
హవ మటు సాఁగఁ బ్రత్యహము నం దుభయుల్ బలుమంది కూలి. ర
య్యవనగమందుఁ గానఁబడె నస్థులగుట్టలు నెత్తురుకాలువల్, ౧౮౬

వ॥ అంత ౧౮౭

క॥ దశవర్షసహస్రాంతమున శతమఖుండు దితినందనవ్యూహముచేఁ
బ్రశమితపరాక్రముండయి భృశము విచారించి దివిజబృందముతోడన్ ౧౮౮

శా॥ శ్వేతద్వీపములోన శేషఫణిపైఁ జెల్వొప్పఁ బవ్వళించి సం
ప్రీతిన్ లక్ష్మి పదంబులొత్తుచును సుస్మేరాస్యయై యుండ స
చ్చేతస్కుండయి యోగనిద్ర మను నా శ్రీకాంతునిన్ డాసి తాఁ
జేతుల్ మోడ్చి వేదవాక్యములచేఁ జేసెం దదర్హస్తుతుల్, ౧౮౯

చం॥ సురపతియిట్లు భక్తి శ్రుతిసూక్తుల స్తోత్రము సేయ లేచి యా
కరివరదుండు దైవతనికాయముఁగాంచి స్వయంబవచ్చి "యో
హరిహయ! మూఁడులోకముల యందఱకుం గుశలంబె కా?" యటం
చతిముదిఁ బ్రశ్నచేయుటయు నాతఁడు దోసిలియొగ్గియిట్లనున్, ౧౯౦

ఉ॥ "బాష్కలియన్ నిశాచరుఁడు భర్గవితీర్ణవరంబు పేర్మి ధా
త్రుష్కులచే నజేయుఁడయి నూత్నబలంబున నొప్పుచుండెఁ, ద

స్మరక్కరుఁ డాజిలోన నను మూర్ఛితుఁ జేసి దివంబునందు బ
ల్దివ్యకృతుఁడై వసించెఁ దనతోంటినివాసముమార్చి యిచ్చ్యోడన్, ౯౧

వ॥ అదియుకతంబున దేవతాగణంబులతో నీశరణుఁజొచ్చియున్నవాఁడఁ, దొల్లి హిరణ్యాక్షహిరణ్యకశిపులబారినుండియు మఱికొందఱుదురాత్ములబారినుండియుఁ దప్పించి మమ్ము సంరక్షించితియున్నవాఁడ వీవయైయుంటివి కావున బలవత్తరుండగు నీరాక్షసునుండి మముఁ గాపాడంగలభారము నీయందె యుండియున్నయది, నిన్ను విడిచిన బామ్మరలిచేఁ బరాభూతులమగుమాకు వేఱుగతి గానంబడ" దని వచించుటయు భగవంతుం డిట్లనియె, ౯౨

ఆ॥ "నేన యానరాదు నిగ్రహంబొనరింతు సమయమేగుదేర జంభభేది!
కాన సురతపంబు గావించుచుండుము మంచిసమయ మరుగుదెంచువఱకు, ౯౩

ఆ॥ అతపంబుపేర్మి నతిబలవంతుఁడౌ అన్నరాదు గెలువఁదగినశక్తి
యేరుపడెడినీకు నింతయునిక్క" మం చిట్లుపలుక వెండి యింద్రుఁడనియె, ౯౪

కం॥ ఏక్షేత్రంబునఁ జేయుదు రాక్షసుఁబరిమార్పఁ దగిన ప్రబలతపం బో
పక్షీంద్రవాహ తెల్పవె యీక్షణమున యందయరిగి యే మొదలిడుదుమ్" ౯౫

కం॥ అనవిని భగవంతుండగు వనజాక్షుఁడు పెద్దప్రొద్దు వసుధాస్థలమం
దునఁగల సకలక్షేత్రములను దేవాయతనములను లలిఁ దలఁచిమదిన్ ౯౬

వ॥ "చమత్కారపుర క్షేత్రంబు సర్వసిద్ధిప్రదాయకంబు గావున నైకంబయరిగి వానిరూపుమాపుటకై వరతపంబొనరించు"మనుటయు సహస్రాక్షుండు వెండియునిట్లనియె, ౯౭

చం॥ "చనము భవద్విహీనముగఁ జక్రి! మఱొక్కడ కేము,మానుషా
శనవరుఁడైనబామ్మలికిఁ జాలభయంపడియుంటఁ జేసి,కా
వున నట కీవురాఁ గలసిపోయి భవత్పరిరక్షణంబునన్
బొనరుతుఁ దత్పురంబునను భూరితపశ్చరణంబు నిష్ఠమై" ౯౮

తే॥ అనుడు భగవంతుఁడగువిష్ణుఁ "డట్లె" యనుచు సురలతోడఁ జమత్కారపురికినరిగ,
నంత వేలుపులెల్లరు నచటఁగట్టి రాశ్రమంబులు వేర్వేఱ నద్భుతముగను, ౯౯

చం॥ హరియును క్షీరవారినిధి నాత్మ స్మరించి పురాతనమ్మహాదాం
తరమునఁగల్పి సర్వసుమనస్సులు స్తోత్రము సేయుచుండ న
త్తఱిఁ దెలిదీవియందువలెఁ దజ్జలమందు శయించిమించె నో
ధరణిసురేంద్రులార! విబుధప్రజ మేలి సముద్ధరింపఁగన్, ౧౦౦

వ॥ అంత శుభంకరంబగు [illegible] ద్వితీయాదివసంబున [illegible] సనుదెంచి బాహ్మ [illegible] కులలోచనుండగు [illegible] తో బురందరా! నేఁ డకూష్మకేయ ద్వితీయ [illegible] న కత్యంతప్రియకరంబు, నాలుగుమాసంబులు [illegible] నించుచుఁ బూజితుండగు విష్ణుండు సకలాభీష్టంబులను [illegible] యుఁ దత్సంకల్పిందనుం డిట్లు చతుర్మాసంబులను [illegible] య్యెఁ, దేజఃపరీతుండగు [illegible] తుండవై యాబాహ్మణాలిం బరిమార్ప [illegible] వారుప్రిచ్చుటయు నాలేఖర్షభుండు, ౬౦౧

క॥ [illegible] జనించెనుఁ [illegible] విడిచినను వానియెదుటికి నడ[illegible]గ లే [illegible] ౬౦౨

చం॥ అనియిటువిన్నవించుట[illegible] నాకగ [illegible] తేవ తేళ! నీ
వెనుక నెరచ్చుచున్న [illegible] వేగ సుదర్శనచక్ర [illegible]
ద్దనుజులనంద [illegible] రయమ [illegible] బరుండ [illegible]
చనివిడిచెన్ సుదర్శనము [illegible] ౬౦౩

క॥ శక్రుఁడుగూడ సుదర్శనచక్రము [illegible]
ర్వక్రిపరాక్రిమమునను మహాకూరియల [illegible] ౬౦౪

క॥ ఆచెనటిద్రైనబాహ్మణాలి పై చక్రము [illegible]
గాచలము వజ్రహతిఁ [illegible] ౬౦౫

క॥ ఆవిధమున మదదర్పితులై వెలసెడి [illegible]
దావధియించి సుదర్శన మాత్మ [illegible] ౬౦౬

ఉ॥ అప్పుడు [illegible] లాత [illegible]
చప్పున వెండి మాధవుని సన్నిధి కేంగిన [illegible]
యప్ప! భవత్ప్రభావమున నందఱు [illegible]
మెప్పటి [illegible] ముజ్జగము [illegible] ౬౦౭

ఉ॥ కావున శత్రుభీతి యి [illegible]
రోవహమైన [illegible] యొందువచిం [illegible]
శ్రీవిభుఁ డిట్లు [illegible] నీ పతి! నీవు [illegible]
బావనజీవనంబగుచు [illegible] ౬౦౮

ఆ॥ ఆదరంబుగాఁగ నడపెంచి నీవిందఁ దనూనశ్వేతయానసామ సుపవిత్రంబు
నాల్గునెలలునుండి యాచరింపు, మందరయులుని కెక్కొక్కరేని, ౬౦౯

వ॥ అట్లుండిన నన్నుం దయఁబూజించి దుర్లభలోకంబులం బొందఁగలండు కావున నీవేగి శిఖంబున రాజ్యంబేలుచుఁ గార్యములు గలిగినప్పుడు శ్వేతద్వీపంబునం బోలె నిష్కళంకంబుగ మదలనన్నిచ్చటనె దర్శించునది" యని వాసుదేవుండు వచించుటయు నాశత్రుఘ్నతుండు జోహారోనర్చి పయనంబొనరించె, లోకహితార్థంబుగా నారాయణుండా క్షేత్రంబున వసించె, జలశాయి యాప్రదేశంబుననుండుటకుండినకతం బియ్యది చతుర్మాసంబులును భక్తిశ్రద్ధాసమన్వితుండై యద్దేవునిఁబూజించుజనుండు పరమగతిం బడసెడి, నట్టి లక్ష్మిరి సర్వదేవగణంబులప్రియత్నంబున ద్వారకయైయలరారుచుండెఁ, చాతుర్మాస్యంబున నేకాదశీవ కాలంబులను జలశాయిని సేవించినఁ జిత్తసంబులను దుర్లభ సిద్ధించుఁగావున సర్వప్రయత్నంబులచేతను సర్వకాలంబులను విశేషించి చతుర్మాసంబులను ద్వారక సంసేవనీయంబు, మఱియును, ౬౧౦

* విశ్వామిత్రతీర్థ మహిమాభివర్ణనము *

క॥ విశ్వామిత్రాఖ్యతపస్వీశ్వరకృతమగుచు నచట నేకనొకకుండం
బాశ్వాఖిలార్థదమై మహి శాశ్వతయశమునుఁగడించె శౌనకులారా! ౬౧౧

క॥ అచ్చటఁ జైత్రతృతీయను వచ్చి కృతస్నానుఁడైనవాఁడు సుమేధా
లోమ్మగఁజేయుంగలిగిన యచ్చపుఁజక్కందనంబు నందంగలుగున్, ౬౧౨

తే॥ కలికియైనను నచ్చోట జలకమాడి యలిని సంతానసౌభాగ్యములను గాంచు"
ననివచించుటయును శౌనకాదిమౌను లెంతయును నబ్బురంపడి యిట్టులనిరి, ౬౧౩

కం॥ ఏకాలంబున నక్కడ నక్కౌశికసంయమీంద్రుఁడు తీర్థముదా
నెక్కాలమున నేర్పఱచెనొ చక్కవచింపుము మహాత్మ! సర్వముమాకున్" ౬౧౪

వ॥ అనినవిని సూతుండు వెండియునిట్లనియె, ౬౧౫

తే॥ "గుప్తగామినియగు జహ్నుకన్యతోడ స్వజలముల స్నాతులైనట్టిజనుల పాప
ములహరించుచు నొకవాఁగు బాలమహత్త నవని నవధూతమైయుండె నచటమున్ను,

కం॥ అటఁబెట్టఁగఁబడు తీర్థము తెలియనఁ బితృదేవతలను దనువును, మఱియు
త్కటఫలద నచటజరిపిన యెట్టివంటిసుకర్మమును నొకింతమకయ్యెనన్, ౬౧౬

ఆ॥ చైత్రసితతృతీయ నవిత్పుణ్యంబును భరణి గలసియున్నపట్ల నొక్క
యాడులేడి బోయయమ్మున కగ్గమై వచ్చి దానఁజొచ్చి చచ్చిపోయె, ౬౧౭

తే॥ వచ్చి మేనకయనుపేరియప్సరసయుమాకుఁ దత్తీర్థమగు నీశ్వరుమహిమవలన,
మాఱి స్మృతతన్మహాత్మ్యయై మఱలనంత జలకమాడెనుభక్తిఁ దచ్ఛాయపాస, ౬౧౯

క॥ జలకంబాడితదంగన తలవంద్ర కళాంశ్వకోనుమునఁ దత్తీర్థమునన్
గులుకుసడల్పఁ జరింపఁగ నలవిశ్వామిత్రమహాముని యటకగు దెంచెన్ ౬౨౦

సీ॥ అపరమన్మథుఁడునా నత్యంతసౌందర్యవంతుఁడై వేవేగవచ్చువాని
సకలాంగకంబులసౌష్ఠవంబున మోహదయూపనావిర్భూతి యలరువాని
దనదు విశ్వామిత్రతను లోకబాంధవునీప్తిచే సర్వత్రఁ దెలుపువాని
బాల్యమాదిగ నడ్పఁబడుప్రతంబులచేత నొకకొంత కృశమైనయొడలివాని
మేనకాభిధానయైన యచ్చరమచ్చెకంటి తేటపాఱఁగాంచి క్షణము
నిలిచి మదనబాణనిర్భిన్నహృదయుఁడై సురతకాంక్ష నెదుటఁ గదియఁగుటయును ౬౨౧

కం॥ మున్నెన్నఁడును దాఁబొడఁగన్నది విన్నదియుఁగాని కమలదళాక్షిన్
గన్నారఁగాంచి యమ్ముని తెన్నుంబ్రశ్నించుకొనుమదిన్నిమదులన్ ౬౨౨

కం॥ "శుభమగుఁగావుతనీ కోయిభగామిని! విష్ణుదేవునెడలను నీక
వ్యభిచారిణియగుభక్తియు బ్రభవమ్ముం జెందుఁగాత పరమశుభాంగీ! ౬౨౩

సీ॥ అమ్మ! నీపెనిమిటి కర్మసాధ్యములిమ్ము చనుకూలమై యుండె యన్వహంబు?
సోదరీ! నీభర్త చుట్టాలకుం బెట్టు మృష్టాన్నములకెల్ల నిష్టపడునె?
పుత్రి! నీపతిపిత్రిపోవుందాఁకఁ బందుబులొత్తుచు మేలొనర్చియుండుగదనె;
పడఁతి! నీ మమగండు పఱతెంచుచో లేచి భయభక్తులను నిల్వఁబడుచునుండె?
సాధుఁ డాఁకలిగొనియున్న నాఁడుగూడ నత్తమిల్లువుకద చల్లులారగించి?
రమణునాజ్ఞకు భంగంబు రానియట్లు మనుదుకద చెప్పినటువంటిమాటవినుచు?

తే॥ ప్రొద్దుపొడుపునలేచి యెప్పుడునునీవ యాచరించెదెగృహమార్జనాదికములు?
శక్తికంచేనలేకుండ సలిలమన్న మిడుదె గురుదైవతంబుల కెలఁగినీవు? ౬౨౪

ఆ॥ ప్రొద్దుగ్రుంకఁగానె బోనంబుతినవుగా పిల్లికేని పిసుచఁ బెట్టకుండ?
అనుదినంబు శ్రవణమాచరించెదెభక్తిఁ దద్జ్ఞముఖమునుండి ధర్మములను, ౬౨౫

ఆ॥ ఎంచి మూరుకబట్ట నేడు పర్యాయముల్ వడియఁబోయఁబడిన మడుగునీరు
త్రావుచుంటికదవె దాక్షిణ్యవతినీవు సూక్ష్మజంతువితతి సురుగకుండ.? ౬౨౬

కం॥ చుఱుకుచుఱుక్కున దేహము కఱచుచునున్నయపుడేని కరుణామతివై
పరిరక్షింతువుకద సోదరి!మత్కుణదంశములను దనయులఁబోలెన్? ౬౨౭

కం॥ శ్రవణముచేసి పురాణము లవలా! తద్వాచకునకు నర్థములిడెదే?
యవనీసురులకుఁ జేయుదె వివిధగ్రంథంబులొసఁగి వేమఱు పూజల్ ౬౨౯

కం॥ ఎవఁడితిహాసపురాణశ్రవణంబొనరించి చాలశ్రద్ధను దుదకున్
లవమేనియునాక రేఁగునో యవుసాతఁడు శాస్త్రచోదితఁడబ్బవు ఫలముల్,

సీ॥ గుడికేగి గీతాదికృత్యంబులొనరించి కొలుచుచుండెదె శక్తికొలఁది దేవు?
సాధుల కడుఁదప్పుఁ సలిపి నమస్కృతుల్ కట్టఁ గప్పఁగ నిత్తె వృద్ధులను?
నూరక పొరుగిండ్ల కరుగుచుండవుకదా యిచ్చ రాతిరిపవ లుచ్చటలకు?
జను లిండ్ల వెనుక వైచిన భిన్నపాత్రముల్ పనికివచ్చినను గైకొనవుగాదె?
దాది కులట వేశ్య దూతిగాఁగలిగిన స్త్రీలఁ గలసిమెలసి తిరుగవుకద?
సిగను బూలచేత మొగము కుంకుమచేత రంజితంబొనర్చి రాణనుండె? ౬౩౧

చం॥ కుపితుఁడు కాఁగ నీదుపతి కోమలి! యంతరమీక యెద్దిరో
యపగతకోపుఁ జేయుటకునై ప్రియభాషణము ల్వచింతుగా?
స్వపతి పరస్థలమ్మునకుఁ జన్నపు డెవ్వియు ప్రాతచీరలే
యెపుడును బాల్చుచుందుకద యొబ్బరికంబుగఁ జాల దీనవై, ౬౩౨

* విశ్వామిత్రుని మేనక మోహించుట *

వ॥ అనిన విని మేనకయిట్లనియె, ౬౩౩

ఉ॥ "అన్యులు త్వన్ముఖోద్గతములైన స్వధర్మము లాచరించుచున్
మాన్యతనొందఁగందగిన మానిను లిచ్చకువచ్చినట్లుగాఁ
గన్యలమై విహారములఁ గాలముపుచ్చుచునుండు సర్వసా
మాన్యలమేము మౌనివర! మాకవియేటి కుపన్యసింతిటుల్, ౬౩౪

కం॥ ధర్మిష్ఠులునివసించెడి నిర్మలమగు తీర్థమిద్ది, నీ వటులైనన్
మర్మంబునుహరియించుచుఁ బేర్మిని నెచ్చోటినుండి విచ్చేసితిటుల్, ౬౩౫

కం॥ అలరులవిల్తునితోడం దులఁదూఁగడు నిన్నుఁ గన్నతోడన నాపైఁ
బులకలు మొలవందొడఁగెను జలజాంబకుఁ దాడికింక సైపఁగఁజాలన్, ౬౩౬

ఉ॥ కావున వేగవచ్చినను గాఁగిటఁ గ్రుచ్చి రమింపకుండినన్
భావజసాయకాగ్నిఁబడి బగ్గునమండి శవగ్రమందనా

జీవములం దృజించెదను, స్త్రీవధపాతక మీవు చెందెదవో
భూవిబుధాగ్రగణ్య!, యనఁ బొత్తిగ నంగొని యూతఁడిట్లనున్, ౬౩౭

సీ॥ "నిత్యోపవాసము లెన్ని యప్పుడుఁ జేసితిమేము చాంద్రాయణాదిక సద్వ్రతములఁ,
దరుణీజనంబుల స్మరణ మేనియు మేము చేయంగ నొల్లము చిత్తములను,
దర్పకాగమములం దగినంత గా మేము పొందిక మర్జించియుంటి మెత్తి,
మంబికావల్లభు ననుశాసనము మేము శిరసావహించి సంచరణ సేతు
మెల్లవ్రతులకర్హమే బ్రహ్మచర్యంబు, పాశుపతులకుం దపశ్శ్లాఘ్య
మట్లుగాన నెట్టి కభిలషించెదు నన్నుఁ జూచి మొగమోట మింతయు నేల గాంచ, ౬౩౮

కం॥ ఒకవేయి యేండ్లు లోనర్చిన పాకలంక మహోగ్ర తపము నాశముఁ గాకె చెలీ!
యొకపరి చేయుంగాఁ బరఁ దివిక నాబ్జముఖీరతి సలిపిన ఘోరంబగున్, ౬౩౯

కం॥ పాశుపతు నన్ను వలచి యిటు లోకశశిముఖి! యేల యిట్టి దుర్వ్యసనపటి
వాశివశాసనమున నపాత్రోశత్వం బెట్టిచేఁత, పాపానమునన్, ౬౪౦

ఉ॥ పాశుపతవ్రతస్థుఁడయి పైదలి సంగము చేయఁజాలఁడు గు
ప్తాశయుఁ డాత్మవంశభవులౌ పదియుండ్రు యతీశులన్ గత
క్లేశులఁ గూడఁ దీసికొని కృష్ణకరంబయి కాలునట్టి కీ
నాశునివీటికేగి పలునాళ్లు వసించెడిఁ బద్మమానుఁడై, ౬౪౧

కం॥ సంగము మాటయటుంచుము, యంగన సంస్పర్శనంబ యగును కారణమ, ము
ట్లుంగాక పాశుపతులు ప్రసంగం బేచేయరాదు భామలతోడన్, ౬౪౨

కం॥ కావున బద్మదళాక్షిరో! వేవేగ యిచటినుండి వెడలుమిరుంకన్
దావక మైనయభీష్టం బేవలన లభ్యమగునో యేగుము చటికిన్" ౬౪౩

* పశ్చాత్తాపము త్రిశ్వార మాహాత్మ్యము *

చం॥ అనవిని "నిశ్చయంబుగ నె యజ్ఞుఁడపీవు పరిగ్రహంబునన్,
దనికయితా భ్రమించి యిటు దండకుఁ జేరిన యప్పరాంగనన్
గనుకనె బ్రహ్మచింతెదు సుఖంబుగఁ గూడక" యంచుఁ బల్కి సద్
గనలువహించి నిష్ఠహతఁ గోశరుఁ డవ్వనజాక్షి కిట్లనున్, ౬౪౪

ఆ॥ "ఈవు బ్రదుకు చావు, మేఁగానుగ గ్గను, వ్రతవినాశజనితపాతకమును
మించు స్త్రీవధాఘమం చాకధర్మంబుఁ జెప్పియుంటి, వద్దియొప్పదెందు, ౬౪౫

కం॥ విపత్కృతియున్నది స్త్రీవధమునకృతికిఁ, దదీయసంగదోషంబున కం
విపత్కృతి మైయుండదు తన్నిష్కృతి, గాన ననుమింక నీవెట కేనిన్, ౬౪౬

భారతీయ ప్రబోధము.

చిదంబరీయము.

— శతావధాని చిదంబరశాస్త్రి ప్రణీతము —

సీ॥ నామాట వినరు మీకేమి మూడెనటంచు
విసువొందుచున్నదీ వేదమాత
ననుజూడకున్న మీపని సున్నరా యంచు
వాదించుచున్నదీ వేదమాత
నాకన్న దైవంబు మీకింక లేదంచు
బోధించుచున్నదీ వేదమాత
ననునమ్మియుండు మానవుఁడు నా కొడుకంచు
విభజించుచున్నదీ వేదమాత

గీ॥ నాకతంబునఁ బ్రాప్తించు మీకభీష్ట
వృద్ధి మఱవకుండ నెడు నీ వేదమాత
ప్రోడలగు వారు తలలెత్తి చూడరయ్య
న్యాయమతులార ! యో భారతీయులార ! ౧

సీ॥ ఆశ్రమధర్మంబు లడుగంటె వర్ణసాం
కర్యంబు మిగులఁ బ్రాచుర్యమందె
స్వత్వనివృత్తిపూర్వకమైన పరవేష
భాషాభిమానంబు ప్రబలమయ్యె
ఆత్మీయ కులగోత్ర మన నెట్టిదోకూడ
నెఱుఁగమంచను కాల మేగుదెంచె
బాపలో భూపులో కాఁపులో చేపలో
తెలియఁజాలని యవస్థలుఘటిల్లె

గీ. దేవభాషకుఁ బ్రాణసందేహ మొదవె
నార్యుల కనార్యభావంబు లతిశయిల్లె
గొంపమునిఁగిన దీక్ష నుద్ధరింపరయ్య
వ్యాయమతులార ! యో భారతీయులార !

సీ॥ మన తాతయగు వసిష్ఠుని ప్రభావము విన్న
సారెసారెకు గుండె ఝల్లుమనదె ?
మనపూర్వుఁడగు నగస్త్యుని మహాత్వము విన్న
నుస్సురంచొక్క నిట్టూర్పు రాదె ?
మనశూరుఁడైన ద్రోణుని ప్రతాపము విన్న
నొడలెల్ల దావాగ్ని నుడికిపోదె ?
మన ధీరుఁడైన భీష్ముని నిగ్రహము విన్న
భీతిచేఁ గనుదోయి మూతపడదె ?
గీ॥ అట్టి వీరుల కడుపునఁ బుట్టినకు
కేమి సార్థక్యమో నూహింపరయ్య
ముప్పు వాటిల్లినది కన్ను విప్పరయ్య
వ్యాయమతులార ! యో భారతీయులార

సీ॥ కార్యసాధనమందు ధైర్యంబు లేకున్నఁ
బరిహాసమని జంకఁ బోయరయ్య
మతదూషితంబైన బ్రతుకేటికని యెంచి
తెంపుతో దుష్ట సాహసింపరయ్య
ఋషివంశమందుఁ బౌరుషవంతు లెందఱో
పుట్టినారని తలపెట్టరయ్య
మనతల్లి వేదంబు తనబిడ్డలకు నిచ్చు
స్వత్వమెల్ల సూచించె నరయరయ్య
గీ॥ హీనవృత్తి పరిచారంబు మానరయ్య
పూర్ణమగు నైకమత్యంబుఁ బూనరయ్య

సీ॥ స్నానసంధ్యాద్యనుష్ఠానసత్యముతోడ
బూర్వు లొసఁగు హోమమ్ము పొందరయ్య
ఫాలభాగమునందు బ్రహ్మవర్చసమిచ్చు
తిలకంబు నింపుగా దిద్దరయ్య
రట్టుఁజేసికొనెడి జుట్టు సౌభాగ్యంబు
లీయఁబోదని తీసి వేయరయ్య
జాతికిఁ దగిన వేషంబులఁ ధరియించి
తెలివితేటలదోష మిలఁగరయ్య
గీ॥ సకరిగున సీఁటు సోడాలనంతఁ బోక
బలముఁ దేజంబు ధైర్యంబుఁ గలుగఁజేసి
దాహహరార్చెడి నీరంబు త్రాగరయ్య
న్యాయమతులార ! యో భారతీయులార ! ౭

సీ॥ మన దివ్యతేజంబు మట్టిపాలయిపోయె
నిఁకనైన మీరు మేలుకొనరయ్య
మనశక్తియుక్తులొక్కసికి బాసలాయె
నిఁకనైన మీరు మేలుకొనరయ్య
మన తల్లికంట భోరున నీరువచ్చుచుండె
నిఁకనైన మీరు మేలుకొనరయ్య
మనవృత్తమెల్ల నన్యులకు హాస్యంబాయె
నిఁకనైన మీరు మేలుకొనరయ్య
గీ॥ మనవిచారంబు కుక్షిలో మాఁటుమణఁగె
మనవివేకంబు తమములో మునుఁగుచుండె
సుఖముఁగోరెదరేని మేలుకొనరయ్య
న్యాయమతులార! యో భారతీయులార ౮

సీ॥ మన మందబుద్ధులు మనలఁ వేఁచుచునుండ
నుత్తమస్థానంబు నొందుటెట్లు

మన దురాచారంబు మనలఁ గాల్చుచునుండ
సంచితార్థంబు ప్రాప్తించు టెట్లు
మన మనోవ్యాధులు మనలఁ జంపుచునుండఁ
జెందలేని పదంబు చెందుటెట్లు
మన యసూయాదేవి మనల నీడ్చుచునుండ
ఘట్టించి వహ్ని చేపట్టు టెట్లు
గీ॥ కాన మనమిప్పు డన్యోన్య కలహములను
మాని ధర్మాను మతవృత్తిఁ బూని లోప
ముల నివారింప యత్నంబు సలుపవలయు
న్యాయమతులార! యో భారతీయులార! ౯

సీ॥ పిడికెఁడన్న మును కార్చెడి బీదసాదల
విడనాడి మీ రెట్లు కుడుతురయ్య
కనులు గాళ్లులు లేక మనెడు మొండెంబులం
గాంచి మీ మన మెట్లు కరఁగదయ్య
మనతల్లి గోడుగోడున నేడ్చుచుండ ని
ప్పట్ల మీ కెటు నిద్రపట్టునయ్య
మిన్ను పైఁబడుచుండ మేడపై మేడలం
గట్ట మీ కెటు బుద్ధిపుట్టునయ్య
గీ॥ ఆర్యులంధులగతిఁ బ్రాఁకులాడుచుండ
సారటుల నెక్కి గ్రామవిహారములను
నాచరింపఁగ మీ కెట్లు తోఁచునయ్య
న్యాయమతులార! యోభారతీయులార॥ ౧౦

సీ॥ జనని బోధమునందు శ్రద్ధమీకున్నచో
నాదిభాషాశక్తి నందరయ్య
నీతికావలెనన్న నియతి మీకున్నచో
ధర్మశాస్త్రమ్ములం దలఁపరయ్య

ఆస్తికత్వంబునం దాస మీకున్నచో
గురు దేవతాభక్తి నెఱపరయ్య
గౌరవంబార్జింపఁ గాంతు మీకున్నచో
దేశీయ సేవ సాధింపరయ్య
గీ॥ శుభము విభవంబు సేమంబు శుద్ధి బుద్ధి
నున్నవలెఁ జెంద వేడ్క మీకున్న యెడల
న్యాయమగు పూర్వపద్ధతి నడువరయ్య
న్యాయమతులార! యో భారతీయులార ॥ ౧౧

సీ॥ పైకిదూఁకెడు వాంఛ బోకడించెడి శక్తి
ధైర్యమందున్నదో యార్యులార
ఆకర్షణము సేయునట్టి మాహాత్మ్యంబు
భావమందున్నదో భవ్యులార
కార్యంబు సాధింపఁగల నిశ్చయస్ఫూర్తి
బుద్ధియందున్నదో పూజ్యులార
ఆత్మవాంఛాసిద్ధియగు మహాయోగంబు
నీతియందున్నదో నీతిలార
గీ॥ వీని కన్నిఁటికిఁ మూలమైన చిత్త
శుద్ధిగలిగించు భాగ్య సమృద్ధి దేశ
మాతృశుశ్రూషలోనుండె మాన్యులార!
న్యాయమతులార! యో భారతీయులార! ౧౨

సీ॥ చేఁగానిపని మాటచే నయ్యె మును దాని
కేమిసాధనము మీ రెఱుఁగరయ్య
బ్రాహ్మణుం డగ్నివర్ణము నెక్కె మును దాని
కేమి కారణము మీ రెఱుఁగరయ్య
ధర్మంబు మూర్తి మత్త్వముఁదాల్చె మును దాని
కేమిబీజంబు మీ రెఱుఁగరయ్య

దైవరూపంబు పవిత్రతంబు మును దాని
కేమి చిత్రంబు వినా రెఱుఁగరయ్య
గీ॥ భారతీయులు మును మనాచారపైర
ఘోరబుద్ధులు లేక విస్తార దేశ
మేలుటకు హేతువేమి వినా రెఱుఁగరయ్య
న్యాయమతులార! యో భారతీయులార! ౧౪

సీ॥ అన్యాయమైన కన్యాశుల్కమున వంశ
ములకుఁ గళంకంబు గలుగునయ్య
పరమనీచంబైన వరశుల్కమున దేశ
మునకెల్ల నైచ్యంబు పొసఁగునయ్య
సాంప్రదాయాచార సరణి విచ్ఛిత్తిచే
వర్ణంబులకు హాని వచ్చునయ్య
ఆదిభాషా పరిత్యాగంబుచే సూక్ష్మ
ధర్మవేత్తృత్వంబు తప్పునయ్య
గీ॥ కాన నీదుర్గుణంబుల మానరయ్య
హిందుదేశంబులోఁ జేరుపొందరయ్య
తల్లికిఁ గృతజ్ఞతాంజలిం దాల్పరయ్య
న్యాయమతులార! యో భారతీయులార! ౧౪

సీ॥ ద్రవ్యమున్నందుకుఁ దగిన సత్కార్యంబు
దేశసేవయటంచుఁ దెలియరయ్య
ప్రజ్ఞయున్నందుకుఁ బ్రబలసన్మానంబు
దేశసేవయటంచుఁ దెలియరయ్య
అభిమానమున్నందు కతిగౌరవస్ఫూర్తి
దేశసేవయటంచుఁ దెలియరయ్య
శౌర్యమున్నందుకు ధైర్యసాహసలక్ష్మి
దేశసేవయటంచుఁ దెలియరయ్య

గీ॥ ఇంతయేమిటి కింకఁ గన్నులెత్తరయ్య
వాదములను పరీక్షించి చూడరయ్య
తెలివి తేటలు దాఁచకోఁ దెలుపరయ్య
న్యాయమతులార ! యో భారతీయులార! ౧౫

సీ॥ అవ్యయంబగు నానార్థ చింతామణి
వేదాంతసూక్తాబ్ధిలో వెదకరయ్య
మాననీయంబైన జ్ఞానాంజనశలాక
బహుశాస్త్రములనుండి వడయరయ్య
పూజనీయంబైన పూర్వసామర్థ్యంబు
నాచారసమితిలో నందరయ్య
అయురారోగ్యంబు లడఁగించు చండాల
వేషభాషల విడిపింపరయ్య
గీ॥ ఘనమహర్షులలోఁగల ప్రేమమెల్ల
మరల నొకసారి స్మరియించి మంటిలోనఁ
బారులు మండెడి కన్నులు తెఱవరయ్య
న్యాయమతులార ! యో భారతీయులార ! ౧౬

సీ॥ జాతీయమగు పాఠశాలలుంచినఁగాని
కలుగదీ యజ్ఞాన ఖండనంబు
దేశాంతరవ్యాప్తి త్రెంపి వేసినఁగాని
తొలఁగదీ దారిద్ర్య దోహదంబు
స్వాతంత్ర్య సోపాన సరణి కెక్కినఁగాని
నశియింపదీ హీన నర్తనంబు
పరవేషభాషలఁ బరిహరించినఁగాని
లభియింపదీ ముక్తి లక్ష్మికరము
గీ॥ వేదశాస్త్రప్రచారంబు వివిధగతుల
నెల్లచోటులలో వెదఁజల్లకుండ

ప్రధానపోషకులు.

1 శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్ష స్వాములవారు.

2 రాజా బెల్లపురవల వెంకటరాఘవేంద్రరావు బహద్దూర్, జాగీరుదారుగారు, నవాబుపేట.

3 బాకరాజు పరాంకుశరావు దేశముఖుగారు, యాడవరం.

---:O:---

ఈనెల సొమ్ముచెల్లించిన చందాదారులు.

౧ రాళ్ళభండి రాజయ్యగారు. విలేజీమున్సిఫ్. చింతిరాల
౨ తిక్కనభాండాగారము. నెల్లూరు
౩ బేలూరి రామన్నగారు. సదాశివునిపేట
౪ వేమూరు చెంచుకృష్ణయ్యగారు. కందుకూరు
౫ రాజా కందుకూరు బాలసూర్యప్రసాదరావు బహదరు జమీందారుగారు. దేవిడి
౬ కానుమాను సూర్యనారాయణగారు. గుంటూరు
౭ గోపరాజు వెంకటాచలపతిరావుగారు. మోరి
౮ చివుకుల వెంకటసుబ్రహ్మణ్యశాస్త్రిగారు. పల్లెకోన
౯ పురాణం వెంకటరామయ్యగారు. గుంటూరు

అభినవసరస్వతి

పత్రికాధిపతి :— జానపాటి పట్టాభిరామశాస్త్రి

ఇదియొక మాసపత్రిక, ఇందు ప్రాచీన నవీనాంధ్రప్రబంధములును తాత్కాలికవృత్తాంతములును, విమర్శనములును, విద్యావిషయిక మతవిషయిక వ్యాసములును ప్రకటింపబడును. ప్రాజ్ఞసమ్మతములగు తాత్కాలికవ్యాసములవలన గలుగు నానందముగాక చందాదారులకు సం॥కు 2-3 అపూర్వగ్రంథము లలవడును. చందా సం॥ 1కి రు 3-0-0

మాకార్యస్థానమున నెలకొనఁదగు పుస్తకములు.

1	అల్లియాచార్యవిజయము	0	4	0
2	కరణికోద్ధారిణి [పూరె వీరభద్రకవి]	0	4	0
3	వాసంతికాపరిణయ నాటకము	0	4	0
4	కంసవధ నాటకము	0	8	0
5	చమత్కారమంజరి [సింహాద్రి వెంకటాచార్యులు] ...	0	4	0
6	విరూపాక్షపీఠగురుపరంపర	0	2	0
7	నీతిగీతులు [సుమతిశతకమునకు సంస్కృతము] ...	0	2	0
8	విశ్వబ్రాహ్మణశబ్దఖండనము, బ్రాహ్మణశబ్దవిచారము ...	0	3	0
9	విగ్రహారాధనఖండనఖండనము	0	4	0
10	చిత్తూరుజిల్లాతీర్పు విమర్శనము [పత్రికాధిపతి] ...	0	4	0
11	సంకదోషము	0	3	0
12	వీరభాగవతము [మాదిగొండ వీరభద్రకవి] ...	1	4	0
13	పులిందావివాహము [పత్రికాధిపతి] ...	0	4	0
14	గురిగింజ, వస్సలనీతిశతకము	0	2	0
15	శివానందలహరి [కంగెడ రామకృష్ణకవి] ...	0	4	0
16	లక్ష్మీవిలాసము [రాయసము వెంకటపతి] ...	0	4	0
17	నర్సాంపపేట శతావధానము [తిరుపతి వెంకటీయము] ...	0	3	0
18	పశ్చాత్తాపం [illegible]	0	2	0
19	[illegible]శబ్దవిచారము	0	3	0
20	[illegible]	0	2	0
21	శంతనుమహారాజచరిత్ర	0	14	0
22	[illegible]ఖండనము	0	8	0
23	[illegible]	0	4	0
24	[illegible]	1	8	0
25	[illegible]చరిత్రము	0	10	0
26	తిరుపతివెంకటేశ్వరమాహాత్మ్యము	0	[illegible]	0
27	[illegible]	2	0	0

అభినవసరస్వతీ కార్యస్థానము,

గుంటూరు.